నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 26, జూన్ 2024 పేజీలు: 04

## మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా అప్పగించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



➤ వివరాలు 02లో..

# ఆస్పత్రి అక్రమాలపై చర్యలు నిల్..




## కలెక్టర్, సూపరింటెండెంట్ విచారణ బుట్టదాఖలు



- అవినీతి జరిగితే ఏజెన్సీని రద్దు చేయిస్తానన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి
- విచారణ ఏమైందో కానీ ఎన్నికల కోడ్ ఉండగానే గుట్టుగా నియామకాలు
- సూపరింటెండెంట్ కొలువుకు రాజీనామా చేసిన డాక్టర్ రంగారావు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస్ యాదవ్):

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాజీ మంత్రి ఓఎస్డీ, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ కుమ్మక్కై తక్కువ మందిని పనిలోకి తీసుకుని ఎక్కువ మందికి వేతనాలు డ్రా చేస్తు గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని వీటన్నింటినీ విచారణ చేయించి చర్యలు తీసుకునేంతవరకు బిడ్డ వదిలిపెట్టం.. కార్మికులకు న్యాయం చేసి తీరుతాం... అవినీతి పరులను శిక్షిస్తాం అంటూ పలు కాంగ్రెస్ సభల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి చెప్పిన మాటలివి. ఆసుపత్రుల్లో సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్, స్వీపర్ల ఔట్ సోర్సింగ్ నియామకాల్లో గతంలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయి. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ లపై భారీ కుంభకోణం చోటు చేసుకుంది. గతంలో పలు దినపత్రికలు వెలుగు లోకి తెచ్చాయి. ఇదే విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తల నుండి మొదలు కొని ఎమ్మెల్యే మేఘా రెడ్డి వరకు అవినీతి జరిగిందని అవకతవకలు న్నాయని విచారించి చర్యలు తీసు కుంటామని కార్మికుల సొమ్ము నొక్కేస్తున్నారని ఏకంగా ఎమ్మెల్యేనే మండిపడ్డారు. మిగతా 2లో..

**PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER : NALGONDA.**
Present : Sri. B. Bixapathi, M.A. B.Ed.,

Pr.Rc.No.SPL/B2/2022. Dated: 25.06.2024.

Sub:- School Education – 50 % Fee Concession Education to the Children of working Journalist Studying in private Recognized Schools in Nalgonda district – Reg.

Ref: 1. Representation of the President, Telangana State Union of Working journalist (TUWJ), Nalgonda unit, Dt: 21.06.2024.
2. Note orders of the District Collector Nalgonda. Dt: 21.06.2024.

@@@

In the reference 1st cited, the President, Telangana Union of Working journalist, Nalgonda unit has requested the Collector & District Magistrate, Nalgonda to inform the Private schools management to provide fee concession to their children studying in private schools. Hence as per the Note Orders of the Collector & District Magistrate, Nalgonda, all the Management of private recognized schools are informed to give fee concession to the maximum extent possible not less than 50% to the children of working journalists studying in Nalgonda district for the academic year 2024-25.

The receipt of these proceeding should be acknowledged.

Sd/-B.Bixapathi
District Educational Officer
Nalgonda

// Attested //
Assistant Director
O/o DEO, Nalgonda

To
All the Private School Management in the district through concerned Mandal Educational Officers.
Copy to all the Mandal Educational Officers in the district.
Copy to the President, Telangana State Union of Working journalist (TUWJ), Nalgonda unit.
Copy submitted to the Collector & District Magistrate, Nalgonda for favour of kind information.

# జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ..

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి

నల్లగొండ, (నేటి ఫోకస్ న్యూస్)–జూన్ 25:

నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజులో 50% రాయితీనిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రొసీడింగులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టీఈయుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులకు డి.ఇ.వో ప్రొసీడింగ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..





## జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వడం కోసం నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వాలని పాఠశాలల యాజమాన్యానికి సూచించారు. అనంతరం టీ.యు.డబ్ల్యూ.జే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఫీజులో రాయితీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ తో పాటు డీ.ఈ.ఓ స్పందించి వారం రోజుల్లో నే ప్రొసీడింగ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి. మహేందర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రామకృష్ణ, రాష్ట్ర జిల్లా నాయకులు అబ్బోజుమదనాచారి, పోట్టుతు ముత్తు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## తై బజార్ వేలాన్ని నిలిపివేయాలి

- మునిసిపల్ కౌన్సిలర్ల డిమాండ్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మునిసిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తై బజార్ వేలం పాటను వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పాలకవర్గం మునిసిపాలిటీలో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే మూడు రోజుల ముందు కౌన్సిల్ సభ్యులకు అధికారికంగా సర్క్యులర్ జారీ చేసి మళ్లీ ఫోన్ చేసి చెప్పడం ఆనవాయితీగా వస్తోందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత పాలక పక్షం వేలం పాట పాడే కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పట్టణంలో చాటింపు చేయకుండా లోగుట్టుగా వేలం నిర్వహిస్తున్నారని అలాగే మునిసిపల్ జవాన్లతో తైబజార్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నట్లు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఫిర్యాదు మేరకు వేలం పాటను రద్దు చేసినట్లు కమిషనర్ తెలిపారని వారు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె రవి మాజీ కౌన్సిలర్ తిరుమల స్టార్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి అక్రమాలపై చర్యలు నిల్!

(మొదటిపేజీ తరువాయి..)




దీంతో ఆసుపత్రుల్లోనే కాక జిల్లా కేంద్రమంతా ఆసుపత్రిలో నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీ అవినీతి బయటపడిందని ఏజెన్సీని మేఘారెడ్డి మారుస్తున్నారని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఇంతలో ఏమి జరిగిందో తెలియదు గానీ కార్మికుల వేతనాల నుంచి మొదలుకొని పీఎఫ్, ఈఎస్ఐ లో కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగకపోగా అదే ఏజెన్సీ నిర్వాహకుడిని కొనసాగిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ లోగుట్టుగా నూతన నియామకాలు చేపట్టారు. ఎమ్మెల్యే ప్రతినిధులుగా ఖిల్లా గణపురం మండలానికి చెందిన ఓ నాయకుడితో పాటు వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మరో కౌన్సిలర్ ద్వారా వారు సూచించిన వారినే పనిలో పెట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ నిర్వాహకుడి ద్వారా ఆనాటి మంత్రి ఓఎస్డి భారీగా అక్రమాలకు పాల్పడ్డాడని ఆరు నెలల్లో పూర్తి విచారణ చేయించి ఏజెన్సీని తొలగిస్తామని ఎమ్మెల్యే చెప్పిన మాటలన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయి. ఓ పక్క కలెక్టర్ చేయించిన విచారణతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ చేసిన విచారణ నివేదితను కలెక్టర్ కు అందించిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక గల ఆంతర్యం ఏమిటో నేటికీ అంతు చిక్కడం లేదు. ఆసుపత్రి కార్మికుల విషయంలో జరిగిన అవినీతి వ్యవహారంపై కలెక్టర్ విచారణకు ఆదేశించిన తరుణంలో కార్మికులకు మూడు నెలల వేతనాలు నిలిచిపోయాయి. దీంతో కార్మికుల పక్షాన కార్మిక నేతలు ఆసుపత్రి కార్మికులు ఇటీవలే వేతనాల కోసం ఒక్కసారిగా ధర్నాకు పూనుకున్నారు. ఈ పరిణామంతో కాంట్రాక్టర్, వైద్యాధికారుల మధ్య కుదరని సయోధ్య కారణంగానే విచారణ పేరుతో వేతనాలు ఆపినట్లు వెల్లడయింది. ఈ పరిణామంతో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు వేతనాలు చెల్లించారు. ఇదిలా ఉంటే ఎన్నికల కోడ్ సమయంలోనే నూతన నియామకాలు చేపట్టడం, కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకోవడంతో ఏమైందో ఏమో కానీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు అనారోగ్య కారణాలను సాకుగా చూపి తన కొలువకు రాజీనామా చేసినట్లు తెలిసింది.

# రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా అప్పగించాలి



- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎఫ్సిఐకి, సీఎంఆర్ కు ఇవ్వాల్సిన ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి శివారు లో గల రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడాన్, పెద్దమందడి మండలంలోని వీరాయిపల్లిలో గల మల్లికార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేసి రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంత మేర ధాన్యాన్ని మిల్లింగు చేస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్యాల గోడాన్లో ఎస్ పి ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023 -24 సీజన్ కు గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని మిగతా 43 ఏసీకే ల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అలాగే మిల్లింగు విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లికార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11 ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని లేనిపక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం కింద తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటి. నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో రోడ్ల విస్తరణ బైపాస్ రోడ్డు పనులు చేపట్టాలి

- రోడ్లు భవనాల శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం 90 శాతం రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేసిందని మిగిలిన రోడ్ల విస్తరణతో పాటు బైపాస్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారి సీతారామస్వామికి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు వివిధ సమస్యలపై అధికారిని కలిసి వివరించారు. రోడ్ల విస్తరణ పనులు సుమారు 90 శాతం పూర్తి చేశామని మిగిలిన 10 శాతం పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ కౌన్సిలర్లు బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె రవి నాయకులు తిరుమల్ నీల స్వామి ప్రేమ్ నాథ్ రెడ్డి స్టార్ రహీం తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో మల్లు రవిని కలిసిన తైలం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని న్యూఢిల్లీ లోని పార్లమెంట్ భవనంలో పిసిసి డెలిగేట్, వనపర్తి డిసిసి మాజీ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు మంగళవారం పార్లమెంటుకు ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై అభినందనలు తెలిపారు. అనంతరం పార్లమెంటు సమావేశాలను వీక్షించిన అనంతరం మరికొందరు సీనియర్ కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన అనంతరం నూతన పార్లమెంటు భవనం ముందు డాక్టర్ మల్లు రవితో కలిసి ముచ్చటించారు.



# ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన ఇందిరమ్మ

- మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా
- న్యాయవాది మున్నూరు రవికి సన్మానం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

భారతదేశంలో నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1975 జూన్ 25 నుంచి 1977 వరకు 21 నెలలు నియంతృత్వ పాలన సాగించి పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించిందని గుర్తు చేశారు. ఈ మేరకు ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున ఖండిస్తున్నామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మల్లు రవికి ఎమ్మెల్యే ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి న్యూఢిల్లీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘన సన్మానం చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం మూడవసారి ఎంపీగా ఎన్నికై మంగళవారం పార్లమెంట్ భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి పార్లమెంటు భవనంలో భారీ గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.







# ప్రభుత్వ పాఠశాలలో, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

హబ్సిగుడా డివిజన్, పాఠశాలలో కాలేరు యమునాబాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయన కుమారుడు కాలేరు నవీన్ ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాలలో,స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని 6వ తరవగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వారి చేతుల పంపిణీ చేయడం జరిగింది యమున భాయ్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు అలాగే పాఠశాలకు సంబంధించిన సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురాగా సమస్యపై సానుకూలంగా స్పందించి ఏటువంటి సమస్యనైనా తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఉపాధ్యాయులు, పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంథం నాగేశ్వరావు, కాలేరు సుధాకర్ ,అజిత్ రెడ్డి ,సురం శంకర్,చాంద్ పాషా, బొసాని పవన్, అద్విత్, శ్యామ్, నాని, చందు, లక్ష్మణ్ రావు మహిళ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలి
- కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఖమ్మం బ్యూరో జూన్ 25:**

కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది మొదటిగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.అనంతరం ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్‌కు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు,అనంతరం విద్యార్థులతో మాట్లడి విద్యార్థుల సమస్యలు ఏమైన ఉన్నాయ అని అడిగితెలుసుకున్నారు, ప్రయివేట్ స్కూల్‌కి దీటుగా విద్యార్థులు ఈ స్కూల్‌లో జాయిన్ అవ్వడం చాల సంతోషంగా ఉంది అని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ వేణు గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీర స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరైనారు.





# మోటమర్రిలో మంచినీటి సమస్యకు చెక్





- **పంచాయతీ సెక్రెటరీ ప్రత్యేక చొరవతో మరమ్మతులు**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 25:

గ్రామాలకు నిత్యవసరమైన నీటిని అందించడం లో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్పెషల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని. పగిలిపోయి జామ్ అయినా పైపులను,మరమ్మతులు చేసి, గ్రామంలో ఉన్న చేతి పంపులను, పంచాయతీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ప్రత్యేక చొరవతో వాటిని బాగు చేయడం జరిగింది. తక్షణమే అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ లో ప్రజలకు నీటిని అందించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అలాగే మిగిలిన చేతిపంపులను, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, పంచాయతీ సెక్రెటరీ జోగారావు, స్పెషల్, అధికారి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సన్మానించిన దళిత ఉద్యమ నేత సేవా రత్న అవార్డు గ్రహీత మేడికొండ శాంసన్

నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీగా అఖండ విజయం సాధించిన ఈటెల రాజేందర్ ను శాలువాతో సన్మానించిన దళిత సేవారత్న అవార్డు గ్రహీత, తెలంగాణ దళిత ప్రజా సమాఖ్య అధ్యక్షుడు మేడికొండ శాంసన్ ఈ కార్యక్రమంలో కన్నారం వినయ్ పాల్గొన్నారు.



## విద్య నేర్చుకో విలువ పెంచుకో

మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 25:

మాడుగులపల్లి మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో 2023-2024 పదవ తరగతి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్దశి, ఉత్తీర్ణులైన విద్యార్థి విద్యార్థినులకు 2000ల సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు హెల్పింగ్ హాండ్స్ గా తమవంతుగా విద్యార్థి విద్యార్థులకు నగదు బహుకరణ సహకారం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మా హెల్పింగ్ హాండ్స్ పూర్వ విద్యార్థులం అందరం కలిసి విద్యార్థులకు తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. విద్య నేర్చుకో విలువ పెంచుకో అని సంబోధించారు. విద్యార్థుల కోసం ముందు ముందు మరెన్నో మా వంతుగా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పుల్లెంల శ్రీకర్, రేముడాల శ్రీనయ్య, దర్శనం జానకయ్య, పాల్వాయి సాగర్, తాందార్పల్లి నాగరాజు, మామిడి జానయ్య, దర్శనం లక్ష్మి, హరికృష్ణ, మస్తాన్, అనిల్, రామ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





## సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన

మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 25:



మండలంలోని నారాయణ పురం గ్రామంలో మంగళవారం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ మరియు ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి 10 లక్షల సీ.సీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పిటిసి పుల్లెంల సైదులు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 7 నెలల్లోనే ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ మరియు ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి ద్వారా గ్రామపంచాయతీ కి నిధులు మంజూరు చేయడం జరిగిందనీ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల అనిత వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు గనిపల్లి మోహన్, కాంగ్రెస్ మండల నాయకులు ఆరూరి నరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల నిధుల కోసం దరఖాస్తు చేసుకోండి



- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

బోనాల సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సిగూడలోని ఆంజనేయస్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు ఈవో కి అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు సంబంధించిన వారు అలాగే గత సంవత్సరంలో దర్గా చేసుకున్న వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆషాడ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



## ఇంజనీరింగ్ చదివే ప్రతి బీసీ విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి..

- **బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 25:

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే ప్రతి బీ.సీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని కోరుతూ మిర్యాలగూడలో ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు ద్వారా ఉత్తరాలు పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీ.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గతంలో ఇంజనీరింగ్ విద్య ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి బీ.సీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకొని ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత బీ.సీ విద్యార్థుల కు ఇంజనీరింగ్ విద్య అందనీ ద్రాక్షాలా మారింది 10,000 లోపు ర్యాంకు నిబంధన పెట్టి చాలామంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ చదివే అవకాశం లేకుండా గత ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ నిర్ణయం వలన ఎంతోమంది పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. కాబట్టి నేటి ప్రభుత్వమైన బీ.సీ విద్యార్థుల పట్ల ప్రేమ చూపించి ఇంజనీరింగ్ చదివే ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. ఈ కార్యక్రమం బీ.సీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్లపూడి శ్రీనివాస్, బీ.సీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీ.సీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్, బీ.సీ యువజన సంఘం నాయకులు పట్టణ నాయకులు హరి, నవీన్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.